"ఏటి మావా, అప్పుడే అంత ముసిలోడి వై పోనా వంటావేటి ?"

"నా వనకపోతే కానేటి ? మొన్న నా వయసోడే మా వూరోడు అగపడ్డాడు. అగుపడి ఆ వూసూ ఈ వూసూ ఆడి ఆస్పత్రి కెళతానని లెగిసాడు. పిప్పళ్ళు బస్తాలాగున్నావు. ఆసుపత్రి కేలొరే అన్నాను. "ఏటి చెప్మంటావు ? రేత్రి మా ఆడది.. " అన్నాడు. బొడ్డూడని వెధవలు మీా కెందుకొరే ఈ కబుర్లన్నీని...కాన్త ఒకేలు ప్రొపై ౖట్రు బాబుని పిలు బల్లక్లీన్ సెయ్యమనాలి."

"పల్లూడిపోయినా పోనిది, పళ్ళన్నీ రాకముందు వుడితే తప్పా ?" మీాసం వస్తున్న వాడొకడడిగాడు.

"నిజమేనొరే. ముందటేడు గుంటూరు కెళ్ళినప్పుడు సీవంచెలంగోడు కనిపించి" ఊళ్లోకి నరసమ్మ వచ్చిందిట. నా నెళ్ళి సూసొస్తాను కాన్త టాకీసు కాడ నిలబడు. బేరం పోదో ఏటో అన్నాడు.

"నరసమ్మెవరు ?"
"ఆడొన్నొగ్గేసిన పెళ్ళాం."
"ఒగ్గేసిన పెళ్ళాన్ని సూడ్డానికా"

"పనిమాలా బేరం మానుకొని ఒగ్గేసిన పెళ్ళాన్ని కాపోతే ఒదిగున్న పెళ్ళాన్ని సూడ్డాని కెడతాడటరా ఎవ రన్నా నన్నానీ. నువ్వు మాటి మాటికి అడ్డొచ్చినావంటే లాని దంతాలు కూడా పీకగలను,,,ఇంకా కేటన్నానూ ?

ననుకో... ఇచిత్త్రరం ఏటంటే ముగ్గురు పిల్లలతల్లి అయినా ఆయమ్మ పిల్లల్ని కనడానికి పుట్టిన ఆడదాన్లా గుండదు.

మరింక అదిగో అలాంటి ఆడదాన్నిచ్చిన ఎంకటరత్తం మాంబ కానవి యిన్నిరావంబాబు ఎక్కడి కెళ్ళగల్డు ?

ఎంకటరత్తంబాబు యిన్నినానికి రంగమ్మ నియ్యడము ఒక ఎత్తయితే, తొలిపాలి ఎమ్మెల్లే జెయ్యడం రెండెత్తులు. ఇన్నిరాదం బాకైనా తక్కువనికంగాదు, వేలు జూపిస్తే ఉంగరం మింగేసే రకం తొలిపాలి ఎమ్మెల్లైఅయేకో లేదో మలిపాలి మినిష్టర్రి అయిపోయినాడు. ఆ తరవాత ఐదరాబాదులో ఆ బాబెలాగుండేవాకో నాకు తెల్దు కాని ఇక్కడ ఎంకటరత్తంబాబు మాత్తరం రాజుగారి మాంవలా గెలిగిపోనాడు. మళ్ళీ పెళ్ళిడు కొచ్చినట్టు అయిపోనాకు. ఆ రోజుల్లో అతనిల్లు చూస్తే ఇది ఇల్లా ! మునసబు కోరంటా? అనిపించీది. వొచ్చీవోళ్ళూ, పోయీవాళ్ళు, ఆ జనాన్ని చూస్తే ఇంటిముందు ఒక హాలోటేలో బీడీల బడ్డీవో పెట్టాలనిపించీది.

"మా అబ్బాయికి వుద్యోగం...నా సెల్లెలు మొగుడ్నొగ్గేసింది ... బియ్యం లారీలు ముందు యినానపెట్రు తరవాత కమరిషెల్ టేక్సోళ్ళు పట్టేసుకున్నారు — మీాకు వోట్లిచ్చినాంవని అన్యాయంగా రైటింగ్ కేసెట్టినారు — యీా ఒక్కపాలికి తప్పించేరంటే మళ్లా మావోళ్ళ కూనీ సెయ్యరు — తెల్లారి నెగిస్తే యిలా గడిగీవోళ్ళు లచ్చాతొంబయిమంది ఎపుడొచ్చినా కాదన్లేదాబాబు. తన సేతులమీాద పెజలసొమ్ము ఏలకి ఏలూ ఎల్లేది.

